క్లుప్తంగా

పల్లె దవాఖానా తనిఖీ



సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ

సూర్యాపేట రూరల్ : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి కోటాచలం అన్నారు. శనివారం సూర్యాపేట మండల పరిధిలోని కేసారం గ్రామంలో పల్లె దవాఖానాను సందర్శించారు. ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. ఆయన వెంట మండల వైద్యాధికారి స్రవంతి, సుష్మ, అంజయ్య, ఏఎన్‌ఎం ఉపేంద్ర, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సర్వీస్‌ను పునరుద్ధరించాలి

సూర్యాపేటటౌన్ : 317జీఓలో భాగంగా పరస్పర బదిలీల్లో వచ్చిన ఉపాధ్యాయుల సర్వీస్‌ను పునరుద్ధరించాలని టీఎస్ సీపీఎస్‌ఈయూ జిల్లా అధ్యక్షుడు లక్కపాక ప్రవీణ్ కుమార్ ప్రభుత్వానికి శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పరస్పర బదిలీలను పరిపాలన పరమైన బదిలీగా భావించాలని కోరారు. 317 జీఓలో స్థానికత ప్రకారం కేటాయింపులు చేయకపోడం వల్ల ఉపాధ్యాయులు జిల్లాలు మారాల్సి వచ్చిందని తెలిపారు.

చెరువు నీటిని వదిలిన వ్యక్తిపై కేసు

మద్దిరాల : చెరువు నీటిని తూము ద్వారా వదిలిన వ్యక్తిపై కేసు నమోదు చేశారు. ఎస్‌ఐ మధునాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. చిన్ననెమిల గ్రామానికి చెందిన బెత్తం లింగయ్య చేపలు పట్టేందుకు చెరువు నీటిని తూము ద్వారా వదులుతున్నాడని నీటిపారుదల శాఖ ఏఈ శ్రీకాంత్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో అతడిపై కేసు నమోదు చేశారు.

రవాణా కార్మికుల సమస్యలపై స్పందించాలి



మాట్లాడుతున్న రాంబాబు

భానుపురి : రవాణా కార్మికుల సమస్యలపై ప్రభుత్వం స్పందించి రాజస్థాన్ తరహాలో సామాజిక భద్రత కల్పించాలని తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి రాంబాబు అన్నారు. శనివారం సూర్యాపేటలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆటో కార్మికులు ఉపాధి కోల్పోయారన్నారు. వారికి ఆర్థిక సాయం అందిస్తామన్న ప్రభుత్వం బడ్జెట్లో ప్రస్తావించలేదన్నారు. ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల సంక్షేమ బోర్డు గురించి రవాణా కార్మికులు సుదీర్ఘకాలంగా పోరాటాలు చేస్తున్నా పరిష్కారానికి నోచుకోవడం లేదని తెలిపారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి, ఎస్‌డబ్ల్యూఎఫ్ సూర్యాపేట డిపో కార్యదర్శి ఉప్పు లక్ష్మణ్, డేవిడ్, కిషోర్, సతీష్, లింగయ్య, రాజు, సత్యనారాయణ, సలీం, జానీ, సంతోష్, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, వెంకట్ రెడ్డి, రాజారత్నం, గోవర్ధన్ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

ఆత్మకూర్(ఎస్) : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ కృషి చేస్తోందని పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు గోపగాని సుధాకర్‌గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని అన్ని పాఠశాలల్లో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మోడల్ స్కూల్, కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గుగులోత్ తావుర్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లు సత్యనారాయణ రెడ్డి, మండల కార్యదర్శి సంద్యాల చౌదర్‌రెడ్డి, భూతం సత్యనారాయణ, నరేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కొరదాల రాములు, గునగంటి సురేందర్, మండల అసోసియేట్ అధ్యక్షుడు రసబోతు గోపిరెడ్డి, పులుసు వెంకటేశ్వర్లు, తంగెళ్ల వాసుదేవరెడ్డి, అశోక్, మల్లారెడ్డి, లింగరాజు, అప్పల సైదులు, ఉపేందర్ రావు, వెంకయ్య, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

చివ్వెంల : మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్, మంగళితండా ప్రాథమిక పాఠశాలల్లో శనివారం మధ్యాహ్న భోజనాన్ని మండల విద్యాధికారి కె.గోపాల్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు శిరీష్, పాదిల రవీందర్ పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ

నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు

- ముళ్లపొదలు, పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్న మైదానాలు
- అలంకారప్రాయంగా సూచికబోర్డులు



కేసారంలో నిరుపయోగంగా ఉన్న క్రీడాప్రాంగణం

సూర్యాపేట రూరల్ : గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రామీణ క్రీడా ప్రాంగణాల్లో కనీస వసతులు కరవయ్యాయి. ముళ్లపొదలు, పిచ్చిమొక్కలతో మైదానాలు నిండిపోయాయి. కొన్నిచోట్ల క్రీడా ప్రాంగణాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహిస్తున్నారు. క్రీడా మైదానాలను ఏర్పాటు చేసిన ప్రభుత్వం క్రీడాకారులకు కనీస సౌకర్యాలను కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తోంది. కొన్ని గ్రామాల్లో ఊరికి దూరంగా, మరికొన్ని చోట్ల గుట్టల ప్రాంతాల్లో మైదానాలు ఏర్పాటు చేయడంతో క్రీడాకారులు మైదానాలకు వెళ్లడానికి ఆసక్తి చూపడంలేదు.

అధికారుల నిర్లక్ష్యం..

సూర్యాపేట మండలంలోని 23 గ్రామాల్లో క్రీడామైదానాలు ఏర్పాటు చేశారు. 20 గ్రామాల్లో మైదానాలు పూర్తి కాగా మూడు గ్రామాల్లో స్థలం లేకపోవడంతో మైదానాలు ఏర్పాటు చేయలేదు. మైదానాల్లో కబడ్డీ, ఖోకో, వాలీబాల్, షటిల్ కోర్టులు కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో క్రీడాకారులు మైదానాల్లో ఆటలు ఆడుకోవడానికి మొగ్గు చూపడం లేదు. ప్రాంగణాల్లో బోర్డులకు రూ.30వేల నుంచి రూ.50 వేల వరకు ఖర్చు పెట్టిన అధికారులు, నాయకులు వాటిల్లో సౌకర్యాలు కల్పించడంలో మాత్రం శ్రద్ధ చూపడం లేదని క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా క్రీడా మైదానాల్లో వసతులు కల్పించాలని, గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

యువత ముందుకు రావాలి

గ్రామాల్లోని యువత సంఘటితమై ముందుకు వస్తే క్రీడా మైదానాల్లో సౌకర్యాలు కల్పించడానికి సిద్ధంగా ఉన్నాం. క్రీడా ప్రాంగణాల్లో ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయడానికి నిధులు కూడా ఉన్నాయి. క్రీడాకారులు క్రీడా మైదానాలను సద్వినియోగం చేసుకోవాలి.

\- బాలకృష్ణ, ఎంపీడీఓ, సూర్యాపేట

యువత గంజాయికి అలవాటుపడొద్దు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ధర్మార్జున్, తదితరులు

భానుపురి : యువత గంజాయి మత్తులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుంట్ల ధర్మార్జున్ అన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విద్యార్థి యువజన సమితి కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. గంజాయికి బానిసలుగా మారిన వారిలో మార్పు తీసుకొచ్చేందుకు విద్యార్థి, యువజన సంఘాలు బాధ్యత వహించాలన్నారు. కళాశాలలు అధికంగా ఉన్న సూర్యాపేటను టార్గెట్‌గా చేసుకొని గంజాయి ముఠాలు వ్యాపారం సాగిస్తున్నారని తెలిపారు. ఆగస్టు 6వ తేదీన జయశంకర్ జయంతిని పురస్కరించుకొని గంజాయికి వ్యతిరేకంగా సెమినార్లు, సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం గంజాయికి వ్యతిరేకంగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్ల రమాశంకర్, కార్యదర్శి బొడ్డు శంకర్, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు తండు నాగరాజు, నాయకులు వీరేష్ నాయక్, భాషబోయిన వేణు, బొమ్మగాని వినయ్, సందీప్, సతీష్, నవీన్, యాకుబ్ రెడ్డి, సతీష్, చందు, మురళి, శ్రీనివాస్, మంగు నాయక్, లోకేష్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలపై అవగాహన



మాట్లాడుతున్న ఎస్‌ఐ బాలునాయక్

సూర్యాపేట రూరల్ : సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్‌ఐ బాలునాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని పీజీఎఫ్ నర్సింగ్ కళాశాలలో సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్ మత్తు మందులపై పోలీసు కళాబృందంతో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆన్‌లైన్ మోసాలకు గురికావద్దని, బ్యాంకు ఖాతా, ఏటీఎం కార్డు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నపడవద్దని అన్నారు. ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలని తెలిపారు. యువత లోన్ యాప్‌లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పీజీఎఫ్ కళాశాల ప్రిన్సిపల్ జ్ఞానప్రకాషమ్మ, పోలీసు సిబ్బంది సుదర్శన్, శివనాగపాని, ఉమామహేశ్వర్, సైదులు, యల్లయ్య, గోపి, గురులింగం, క్రిష్ణ, చారి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపు పెంచాలి



ఆత్మకూర్(ఎస్) : ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు



సూర్యాపేటటౌన్ : నిరసన తెలుపుతున్న కమిటీ సభ్యులు

సూర్యాపేటటౌన్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు బడ్జెట్‌లో నిధులు పెంచాలని విద్యా పరిరక్షణ కమిటీ నాయకులు రేపాక లింగయ్య, సుభాని అన్నారు. తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ పిలుపు మేరకు శనివారం కొత్త బస్టాండ్ వద్ద నిరసన తెలిపి మాట్లాడారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా విద్యా రంగానికి 20 శాతం నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతి పాఠశాలకు ఉచిత విద్యుత్ అందించాలన్నారు. పాఠశాలల్లో సర్వీస్ పర్సన్‌లను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిరణ్, ఎల్.భద్రయ్య, సీహెచ్ వెంకటేశ్వర్లు, ఎం.దశరథ రామారావు, పి.వీరన్న, కె.యోగానంద్, వెంకటేశ్వర్లు, సిద్ధిక్ పాషా, క్రాంతికుమార్, వెంకటయ్య, నర్సయ్య, కోటయ్య, కరీం, నాగేందర్ నాయక్, భరత్, సింహాద్రి, ఉమర్, తదితరులు పాల్గొన్నారు.

30శాతం నిధులు కేటాయించాలి

ఆత్మకూర్(ఎస్) : కాంగ్రెస్ సర్కార్ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి అరకొర నిధులు కేటాయించిందని, కనీసం 30 శాతం నిధులు కేటాయించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగయ్య డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో నిరసన తెలిపి ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఇప్పటికే రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు యూనివర్సిటీలు మౌలిక సదుపాయాలు లేక కూనరిల్లుతున్నాయని తెలిపారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని, స్పష్టమైన విధివిధానాలను తయారు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జలగం సుమంత్, పిడమర్తి భరత్, పీవైఎల్ జిల్లా కోశాధికారి బండి రవి, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నరసమ్మ, విద్యార్థులు సంధ్య, మానస, ప్రవళిక, శైలజ, ప్రియాంక, మహేష్, నవీన్, గోపి తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో నాగారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రఘువీర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి శనివారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే సీజ్ చేస్తామని అన్నారు. డ్రగ్స్, గంజాయి, గుట్కా అక్రమ రవాణాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గొల్ల, కురుమలకు అన్యాయం

తిరుమలగిరి : గొల్ల, కురుమలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా ప్రభుత్వం అన్యాయం చేసిందని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిహామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. గొర్రెల పంపిణీ పథకానికి కావాల్సిన నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

టీఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా బొడ్డు లింగయ్య

ఆత్మకూర్(ఎస్) : ఎస్సీ వర్గీకరణ సాధించేందుకు ప్రతి ఒక్కరూ మమేకం కావాలని టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కత్తి ఉపేందర్ మాదిగ అన్నారు. శనివారం ఆత్మకూర్(ఎస్) మండల నూతన అధ్యక్షుడిగా బొడ్డు లింగయ్య మాదిగను నియమించి నియామకపత్రం అందజేశారు. అనంతరం ఆగస్టు 6, 7న నిర్వహించే హలో మాదిగ – చలో ఢిల్లీ కార్యక్రమం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాషపంగు సత్యం మాదిగ, రాష్ట్ర కార్యదర్శి కొత్తపల్లి వెంకన్న మాదిగ, జిల్లా కార్యదర్శి మామిడి సైదులు మాదిగ, జిల్లా ఉపాధ్యక్షుడు పాతకోట్ల రమేష్ మాదిగ, జిల్లా కోశాధికారి ములకలపల్లి కాటయ్య మాదిగ, సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ కమల్ మాదిగ, ఆత్మకూర్(ఎస్) గ్రామ శాఖ అధ్యక్షుడు పడిదల చిరంజీవి మాదిగ, మాతంగి శ్రీశైలం, ములకలపల్లి కృష్ణ, వీరయ్య, ఉప్పుల నాగయ్య, ములకలపల్లి ఎల్లయ్య, నాగయ్య, బొడ్డు నాగరాజు, యాతాకుల నాగయ్య మాదిగ, బొల్లె రవీందర్, బొల్లె చిన్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణ ఫిర్యాదుపై సర్వే

నూతనకల్ : చిల్పకుంట్ల గ్రామ శివారులోని ఊరచెరువు, అయ్యవారికుంటలు ఆక్రమణకు గురయ్యాయని ఇటీవల పలువురు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో శనివారం ఐబీ, రెవెన్యూ శాఖల అధికారులు సర్వే నిర్వహించారు. హద్దు రాళ్లను నిర్ధారించి ఎలాంటి ఆక్రమణలకు గురికాలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐబీ డీఈ హరికృష్ణ, ఆర్‌ఐ ప్రసాద్, సర్వేయర్ రామనర్సయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి



సభ్యత్వ కార్డులను అందజేస్తున్న నాయకులు

సూర్యాపేట రూరల్ : కాసరబాద గౌడ సంఘం అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని గౌడ సంఘం అధ్యక్షుడు రాచకొండ నాగరాజు, ఉపాధ్యక్షుడు బొమ్మకంటి లింగయ్య అన్నారు. శనివారం సూర్యాపేట మండలం కాసరబాద గ్రామంలో గౌడ సంఘం సభ్యత్వం కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా ఎంతమంది అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మారినా ఇప్పటి వరకు సభ్యత్వం కార్డులు ఇప్పించలేదని అన్నారు. ఈసారి తక్కువ సమయంలోనే కార్డులు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కాసరబాద గౌడ కులస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి బంటు వెంకన్న, కోఆర్డినేట్ మెంబర్ కొల్లు బుచ్చయ్య, కోల వెంకన్న, పోలగాని చిన్న గురవయ్య, తాటికంటి జానకి రాములు, పోలగాని వెంకయ్య, మాచర్ల వెంకన్న, కొల్లు రాములు, దుండిగాల సైదులు, చిత్తలూరి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో విద్యార్థులకు బాల సభలు



తిరుమలగిరి : బాల సభలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ



తుంగతుర్తి : బాల సభలో పాల్గొన్న విద్యార్థులు

తిరుమలగిరి : విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు అన్నారు. శనివారం తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బాల సభలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు అంశాలపై నాటికలు ప్రదర్శించారు. బోనాలు, కోలాటం, నృత్యం, డప్పుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దామర శ్రీనివాస్, ఉపాధ్యాయులు సోమయ్య, యాదయ్య, శ్రీనివాసాచారి, విజయలక్ష్మి, సత్తిరెడ్డి, దుర్గాప్రసాద్, అసీఫ్, భానుప్రియ, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : నో బ్యాగ్ డేను పురస్కరించుకొని మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలలో శనివారం బాలసభ నిర్వహించారు. బాలసభ అధ్యక్షులుగా ఐదవ తరగతి విద్యార్థిని గౌడి చర్ల ఆరాధ్య వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు పాలకుర్తి ఎల్లయ్య మాట్లాడారు. బాలసభల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత తెలుస్తుందని అన్నారు. ప్రతి నెలలో 4వ శనివారం నో బ్యాగ్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆటపాటలు, ఉపన్యాసాలు, ఏకపాత్రాభినయం, నాటికలు, జోకులు, కథలు, పద్యాలు, గేయాలు, పొడుపు కథలు, అభినయ గేయాలు, సామెతలు, క్విజ్ వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మల్లెపాక రవీందర్, గుండ్ల ఆంజనేయులు, శిలోజు రమాదేవి, అబ్బగాని మంజుల, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది



పెన్‌పహాడ్ : సింగారెడ్డిపాలెంలో ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న ఎంఈఓ



అర్వపల్లి : సూర్యనాయక్‌తండాలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ

పెన్‌పహాడ్ : ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఎంఈఓ నకిరేకంటి రవి అన్నారు. శనివారం సింగారెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్తున్న పోరెడ్డి హైమావతికి నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు రూ.4వేల విలువ చేసే టై, బెల్ట్‌లను సమకూర్చగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బొల్లెద్దు నరేందర్, సహ ఉపాధ్యాయులు నల్లా శ్రీనివాసులు, పబ్బతి సరిత, ప్రమీల, బైరెడ్డి భద్రారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్వపల్లి : సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎంఈఓ బాలునాయక్ అన్నారు. జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని సూర్యనాయక్ తండా, వీర్యనాయక్‌తండా ప్రాథమిక పాఠశాలల్లో సుదీర్ఘకాలం పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు జి.చంద్రారెడ్డి, కె.మురళిలను శనివారం సూర్యనాయక్‌తండా పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఎస్.సరస్వతి, ఉపాధ్యాయుడు కె.రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ తార వెంకన్న, మాజీ సర్పంచ్ ఎల్.స్వాతిరవీందర్‌నాయక్, పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు డి.యల్లయ్య, వి.సైదులు, టీపీటీయూ జిల్లా అధ్యక్షుడు భూపతి శ్రీనివాస్‌గౌడ్, ఎస్‌ఎంసీ మాజీ చైర్మన్ జి.నర్సింహ, అంగన్‌వాడీ టీచర్లు, గిరిజనులు, తదితరులు పాల్గొన్నారు.

బీమా పథకంతో రైతులకు ధీమా



రామన్నగూడెం రైతు వేదికలో రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న ఏఓ, ఏఈఓలు

అర్వపల్లి : రైతుబీమా పథకంతో రైతులకు ధీమా కలుగుతుందని మండల వ్యవసాయ అధికారి కె.మల్లారెడ్డి, అన్నారు. మండల పరిధిలోని రామన్నగూడెం రైతు వేదికలో శనివారం రైతుల నుంచి రైతు బీమా దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. వచ్చే నెల 5 వరకు రైతులు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని చెప్పారు. అలాగే రైతు బీమాలో మార్పులు చేసుకోవాల్సిన రైతులు ఈ నెల 30 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మండలంలో కొత్తగా 1342 మంది రైతులు పట్టదారు పాసుపుస్తకాలు పొందారని, వీరంతా రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు శోభారాణి, సత్యం, రైతులు లింగరాజు, సత్యం, పద్మ, సాయన్న, వర్ష, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

చేనేత రంగాన్ని విస్మరించిన ప్రభుత్వం



మాట్లాడుతున్న బ్రహ్మం, పాల్గొన్న నాయకులు

తిరుమలగిరి : బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత రంగాన్ని, చేనేత కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోలేదని చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకుడు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి బ్రహ్మం అన్నారు. శనివారం తిరుమలగిరిలో చేనేత సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు చేయలేదని తెలిపారు. నిత్యావసరాల ధరలు భారీగా పెరగడంతో చేనేత కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేతలకు ప్రత్యేక సబ్సిడీలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో వంగూరి సోమకృష్ణ, మద్దూరి ఉమేష్, రాపోలు కొండయ్య, అక్కల ఉప్పలయ్య, రమేష్, సోమనర్సయ్య, శేఖర్, జయరాములు, కోటయ్య, రాములు, శ్రీనివాస్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

నీటి నాణ్యత పరిశీలన



దిర్శనపల్లిలో భగీరథ నీటిని పరిశీలిస్తున్న జలజీవన్ సమితి సభ్యులు

నూతనకల్ : మిషన్ భగీరథ ద్వారా అందించే నీటిని నాణ్యత ప్రమాణాలతో సరఫరా చేయాలని జల జీవన్ మిషన్ కేంద్ర కమిటీ సభ్యుడు రమేష్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని దిర్శనపల్లి, మిర్యాల గ్రామాల్లో మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న నీటి నాణ్యతను పరిశీలించారు. కార్యక్రమంలో జలజీవన్ మిషన్ కేంద్ర కమిటీ సభ్యులు శ్రావణ్, ఎంపీడీఓ సునీత, పంచాయతీ కార్యదర్శులు తాళ్లపల్లి వెంకన్న, అనిల్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



చివ్వెంలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటుతున్న ఎంపీడీఓ, తదితరులు



మద్దిరాల : చందుపట్లలో మొక్కలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ సత్యనారాయణ



నాగారంలో మొక్కలు నాటుతున్న అధికారులు

చివ్వెంల : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సీహెచ్. సంతోష్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాల గార్డెన్‌లో మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ నాగయ్య, హెచ్‌ఎం కళారాణి, ఈసీ జ్యోతి, టీఏ విజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి రజినిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : మొక్కలను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిది అని ఎంపీడీఓ సత్యనారాయణ అన్నారు. చందుపట్ల గ్రామంలో నాటిన మొక్కల రక్షణకు శనివారం కంచెలను ఏర్పాటు చేయించి మాట్లాడారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పచ్చిపాల సుమతీ వెంకన్న, వంగూరి రమేష్, పంచాయతీ కార్యదర్శి ఉమ, ఫీల్డ్ అసిస్టెంట్ మధు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నాగారం : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీడీఓ దార శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలం కేంద్రంలో వన మహోత్సవం నిర్వహించి మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి బొమ్మగాని హర్షవర్ధన్, యాదగిరి, వినోద, కవిత, శోభారాణి, సరళ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

అర్వపల్లి : అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బొల్లెద్దు అనిత అన్నారు. అర్వపల్లి అంగన్‌వాడీ కేంద్రాలను శనివారం సందర్శించి పిల్లలకు జరుగుతున్న విద్యాబోధనను పరిశీలించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ జిల్లా నవనీత, ఆయాలు పాల్గొన్నారు.

అర్వపల్లి : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధులకు దూరంగా ఉండాలని ఎంపీడీఓ సందీప్ కుమార్ కోరారు. అడివెంలలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను శనివారం పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలను సందర్శించి రిజిస్టర్లను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహాలక్ష్మి, హెచ్‌ఎం యాదమ్మ, టీచర్లు కరుణ, కళమ్మ, సరోజ పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రంలో విద్యాబోధనను పరిశీలిస్తున్న సూపర్‌వైజర్ అనిత

సంక్షిప్త సమాచారం

హాస్టల్ విద్యార్థులకు వైద్యపరీక్షలు

అర్వపల్లి : అర్వపల్లిలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో శనివారం స్థానిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల సామాజిక ఆరోగ్య అధికారి ఎల్.చరణ్, వసతి గృహ సంక్షేమ అధికారి కాటూరి రామానుజాచార్యులు, హెల్త్ అసిస్టెంట్ కుంభం వీరయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

అత్యవసర సమయంలో సీపీఆర్ తప్పనిసరి

మద్దిరాల : హార్ట్‌ఎటాక్ సమయంలో తప్పకుండా సీపీఆర్ చేయాలని మండల వైద్యాధికారి నగేష్ నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయా శాఖల అధికారులకు సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. హార్ట్ ఎటాక్ వచ్చిన వ్యక్తికి నిమిషానికి 100 నుంచి 120 చెస్ట్ కంప్రెషన్స్ ఇవ్వాలని అన్నారు. దీంతో అతడి ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణ, ఎంపీఓ రాజేష్, ఏపీఓ గుండు వెంకన్న పాల్గొన్నారు.

కంటి వైద్యశిబిరం

నూతనకల్ : గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లయన్స్ క్లబ్ ఉద్దేశమని క్లబ్ అధ్యక్షుడు ఏలేటి నారాయణరెడ్డి తెలిపారు. శరత్ మాక్సీవిజన్ కంటి ఆస్పత్రి వరంగల్ వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని మాతా జనరల్ ఆస్పత్రిలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొని మాట్లాడారు. అవసరమైన వారికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. శస్త్రచికిత్స అవసరమైన వారిని వరంగల్ ఆస్పత్రికి రెఫర్ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ బందు కృష్ణయ్య, నాగం సుధీర్‌రెడ్డి, షేక్ నాగుల్ మీరా, సాబాది వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

కాళేశ్వరం జలాలు అందించాలి

తుంగతుర్తి : తుంగతుర్తి నియోజకవర్గానికి కాళేశ్వరం జలాలు అందించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాడికొండ సీతయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. పాలకుల నిర్లక్ష్యం వల్ల ఈ ప్రాంతానికి గోదావరి నీరు రావడంలేదని అన్నారు. ఆయనతో పాటు శ్రీనివాస్, వెంకన్న, నాగయ్య, తదితరులు ఉన్నారు.